క్లుప్తంగా

సమగ్ర విచారణ చేపట్టాలి

ఐనవోలు : ఐనవోలు ఆలయ ఒగ్గు పూజారి మజ్జిగ వెంకటనర్సు మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి కాడ బోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటనర్సు మృతిదేహాన్ని ఒగ్గు, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంగ బీరయ్య, ఓదెలుతో కలిసి లింగయ్య శనివారం సందర్శించి మాట్లాడారు. వెంకటనర్సు మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. అధికారులు సమగ్ర విచారణ చేపట్టి నిజాలను వెలుగులోకి తీసుకు రావాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దయాకర్, రాజు, యాకయ్య తదితరులు ఉన్నారు.

నివాళి

శాయంపేట : మండలంలోని వసంతపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాపారావు తండ్రి రాజేశ్వర్‌రావు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి శనివారం పరామర్శించారు. తొలుత రాజేశ్వర్‌రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామశెట్టి లత లక్ష్మారెడ్డి, సర్పంచ్ ముక్కెర అనూష ప్రేమ్‌సాగర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దేవనాడి మల్లాజీ, మాజీ ఎంపీటీసీ కోసరి గోపాల్, ఉప సర్పంచ్ మహేందర్, నాయకులు మస్తాన్, బాపూరావు, రాజు, దేవేంద్రచారీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి



ఆత్మకూరు : కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య తెలిపారు. మండలంలోని అగ్రంప హాడ్‌లో ఆ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రాం రెడ్డితో కలిసి సమ్మక్క-సారలమ్మలకు శనివారం పూజలు చేసి హాథ్ సే హాథ్ జోడో యాత్రను ప్రారంభించారు. అనంతరం మండలంలోని కటాక్షపూర్ నుంచి హౌజుబుజుర్గు గ్రామం వరకు పాద యాత్ర చేపట్టారు. వెంకట్రామ్‌రెడ్డి గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చరిత్ర, బీఆర్ఎస్ లోపాలను వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, నాయకులు పర్వతగిరి రాజు, పూజారి రాము, ముద్దం సాంబయ్య, బోరిగం స్వామి, తిరుపతి, జయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

దామెర : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు గాయాలపాలైన ఘటన మండలంలోని దుర్గంపేట్ సమీపంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. 108 సిబ్బంది, స్థానికుల కథనం ప్రకారం.. దుర్గంపేట్‌కు చెందిన చిల్ల సంపత్ (20), మోతె సంతోష్ గూడెప్పాడ్ నుంచి దుర్గంపేట్ వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా హనుమకొండ వైపు నుంచి గూడెప్పాడ్‌కు వెళ్తున్న కారు ఊరుగొండ సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న సంపత్‌కు కాళ్లు, చేతులు విరగ్గా సంతోష్ తీవ్ర గాయాల పాలయ్యాడు. 108 వాహన సిబ్బంది ఈఎంటీ శ్రీనివాస్, పైలట్ సాంబమూర్తి క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేసి సంపత్‌ను వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి, సంతోష్‌ను ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సంపత్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దామెర ఇన్‌చార్జ్ ఎస్సై గైకాడి అనిల్‌కుమార్ ఘటనా స్థలిని పరిశీలించినట్లు సమాచారం.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నర్సంపేట రూరల్ : పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సంపేటలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట పట్టణంలోని వల్లభ్‌నగర్‌కు చెందిన బానోత్ రాజేష్(32) శనివారం మధ్యాహ్నం పురుగుల మందు తాగాడు. స్థానికులు గమనించి నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం ప్రాథమిక చికిత్స అందించగా పరిస్థితి విషమించింది. దీంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు రేఫర్ చేశారు. ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. రాజేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయంపై నర్సంపేట ఎస్సై బొజ్జ రవీందర్‌ను వివరణ కోరగా మృతిచెందిన సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని అన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

కోర్కెలు తీర్చే లక్ష్మీనర్సింహస్వామి

- ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఆలయానికి నూతన శోభ
- మంత్రి సహకారం, దాతల చేయూతతో అభివృద్ధి పనులు



నూతన శోభతో కళకళలాడుతున్న లక్ష్మీనర్సింహస్వామి ఆలయం

రాయపర్తి : కోరిన కోర్కెలు తీర్చే లక్ష్మీనర్సింహస్వామి.. తమ ఇంటి ఇలవేల్పుగా పూజించుకునే భక్తులు స్వామివారి ఆలయం నిర్మాణంతో వారిలో ఆనందం నెలకొంది. అద్భుతమైన కట్టడాలతో ఆలయం చూపరులను ఆకట్టుకుంటుంది. త్వరలో ఆలయంలో ఉత్సవాల ఏర్పాటుకు గ్రామస్తులు సన్నాహకాలు చేస్తున్నారు. మండలకేంద్రానికి సమీపంలోని తిర్మలాయపల్లిలో సుమారు 450 ఏళ్లకిందట లక్ష్మీనర్సింహస్వామి వెలిశాడని ప్రతీతి. లక్ష్మీనర్సింహస్వామిని పూర్వీకుల నుంచి తమ ఇలవేల్పుగా పూజించుకుంటూ వస్తున్నారు. సుమారు 300 ఏళ్లకిందట ఆ ప్రాంతంలో గ్రామానికి చెందిన కొందరు రేకుల షెడ్డు వేసి ఆలయాన్ని నిర్మించారు. అప్పటి నుంచి భక్తుల రాకపోకలతో కిటకిటలాడుతోంది. అనంతరం కొన్నేళ్ల నుంచి ఆలయ నిర్మాణాన్ని పట్టించుకున్నవారే లేరు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తయి గ్రామానికి నూతన శోభ సంతరించుకుంది. దేవాదాయ, ధర్మాదాయశాఖ నుంచి రూ.50లక్షలు మంజూరు, దీనికి తోడు గ్రామస్తులు సహకారం అందించడంతో రూ.కోటికిపైగా నిధులతో ఆలయం అద్భుతంగా నిర్మాణమైంది. స్థానిక ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పర్యవేక్షణలో కమిటీ సభ్యుల సహకారంతో నిత్యం పర్యవేక్షిస్తూ నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా తోడ్పాటు అందించారు.

విగ్రహ ప్రతిష్ఠాపన ఇలా..

ఆలయ అభివృద్ధి పనులను పూర్తి అయినప్పటికి విగ్రహాల ప్రతిష్ఠ చేయాల్సి ఉంది. కాగా ఈనెల 26నుంచి దైవ కార్యక్రమాలను నిర్వహించి ఆగమ శాస్త్ర నియమ నిబంధనలతో ఆలయ జీర్ణోద్ధారణ కార్యక్రమాలను నిర్వహిస్తారు. మార్చి 1న లక్ష్మీనర్సింహస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, ఆలయం ఎదుట ధ్వజస్తంభం ఏర్పాటు, ద్వారపాలకులు, గరుత్మంతుడు, కలశ, సుదర్శన చక్రాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పేర్కొంటున్నారు.

మంత్రి ఎర్రబెల్లి సహకారంతో..



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక చొరవతో ఆలయానికి నూతన శోభ సంతరించుకుంది. మంత్రితో పాటు దాతల సహకారం సైతం ఆలయాభివృద్ధికి సహకరించింది. గ్రామస్తుల తోడ్పాటు చాలా సంతోషం.

\- జినుగు అనిమిరెడ్డి, ఎంపీపీ

సమన్వయంతో పూర్తి



గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో గుడి నిర్మాణాన్ని పూర్తి చేశాము. ఏళ్లనాటి గుడి నిర్మాణం ఇప్పుడు నెరవేరింది. గుడి నిర్మాణాన్ని పూర్తి చేయడం సంతోషంగా ఉంది.

\- సోమిరెడ్డి, గ్రామస్తుడు

'మహాశివరాత్రి'ని విజయవంతం చేయాలి



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నెక్కొండ : మహా శివరాత్రి పర్వదిన వేడుకలను భక్తి శ్రద్ధలతో విజయవంతం చేయాలని శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త రామానుజం జగదీశ్వర్, సర్పంచ్ మహ్మద్ మైబూబ్‌పాష అన్నారు. మండలంలోని పెద్దకొర్పోలులో శనివారం మహా శివరాత్రి మహోత్సవ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శివనామ స్మరణలతో అత్యంత వైభవంగా సాగనున్న శివరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భిక్షమాచార్యులు, వెంకటేశ్వరస్వామి, అంబాల రాంగోపాల్, బాదావత్ శోభన్, మెండె వెంకన్న, నర్సింగోజు వెంకటేశ్వర్లు, మల్లయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సంగెం: పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ కళావతి



గీసుకొండ: మొగిలిచర్ల పాఠశాలలో..

సంగెం : మండలంలోని ముమ్మడివరంలో ఈజీఎస్ పథకంలో రూ.15లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ కళావతి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇజ్జగిరి స్వప్న అశోక్, ఎంపీటీసీ కట్ల సుమలతనరేష్, ఉప సర్పంచ్ నాళ్లం వీరస్వామి, కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అలీ, నాయకులు పురుషోత్తం, సంపత్, బందెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు-మన బడి పనులు ప్రారంభం

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 15వ డివిజన్ మొగిలిచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో మన బస్తీ-మన బడి కార్యక్రమంలో భాగంగా శనివారం డైనింగ్‌హాల్, కిచెన్‌షెడ్ నిర్మాణ పనులను కార్పొరేటర్ ఆకులపెల్లి మనోహర్, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్ ప్రారంభించారు. హెచ్ఎం పాక రమేశ్‌బాబు, ఎస్ఎంసీ చైర్మన్ ఆడెపు శ్రీధర్, వీఈడీసీ చైర్మన్ మద్దెల నర్సింగరావు, రైతుబంధు కమిటీ అధ్యక్షుడు గజ్జి రాజు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్టుల పంపిణీ



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సారంగపాణి

వర్ధన్నపేట : వర్ధన్నపేటలో అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు శనివారం మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి టీ షర్టులు, ట్రాక్ ప్యాంట్లు, బ్యాట్, క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమ ప్రతిభను చూపి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు ఎలికట్టె యాకయ్య, తిరుపతి సురేష్, ఎలికట్టె ముత్తయ్య, రాములు, సుమన్, అజయ్, ప్రభాకర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



చెన్నారావుపేట: సాయం అందిస్తున్న నాయకులు



సంగెం: సాయం అందిస్తున్న పాలకవర్గం బాధ్యులు

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన ఎదురబోయిన వీరమల్లు-రేణుకల కుమారుడు రవిచరణ్ ఇటీవల మృతి చెందాడు. కాగా రేణుకతో కలిసి చదువుకున్న 2003-04 పదోతరగతి స్నేహితులు శనివారం రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పెళ్లి చిరంజీవి, వేణువంక యాకాంబ్రచారి, బానోత్ వీరస్వామి, గద్ద అశోక్, కొమ్మనబోయిన అశోక్, రవి, శ్రీను, వెంకటేశ్వర్లు, ఈక లక్ష్మి, పప్పు ఉషా, మద్దెల సరస్వతి, నీరటి కోమల, రాధ, రజిత, సుమలత ఉన్నారు. మాజీ ఎంపీపీ జక్క అశోక్ పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే టీఆర్ఎస్ మండల నాయకుడు కంది కృష్ణ చైతన్య పరామర్శించి క్వింటా బియ్యం అందించారు.

జల్లీలో..

మండలంలోని జల్లీ గ్రామానికి చెందిన వంగపట్ల రాజు కుమారుడు వివేక్ ఇటీవల మృతి చెందాడు. కాగా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన ఎంపీటీసీ బండి అనూషరాజబాబు నాన్నమ్మ యాకమ్మ మృతిచెందగా ప్రజాప్రతినిధులు, నాయకులు పరామర్శించారు. శనివారం గ్రామానికి చేరుకొని అంత్యక్రియలల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, బిల్లా సుధీర్‌రెడ్డి, ఐత రాంచందర్, గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ చిన్నాల తారశ్రీరాజబాబు, బొమ్మెర వీరస్వామి, ఎండీ ఉస్మాన్, బండి కుమార్‌తో పాటు తదితరులు పరామర్శించారు.

బీమా నగదు అందజేత

సంగెం : మండలంలోని లోహిత పెద్దతండాకు చెందిన భూక్యా కిషన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా లోహితలోని శ్రీ రాజరాజేశ్వర పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడు కావడంతో అతని భార్యకు అభయనిధి బీమా నగదు రూ.60వేలను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

కేసు నమోదు

చెన్నారావుపేట : విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట మహేందర్ శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన గండు రాజు ఇదే గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి శ్యాంప్రసాద్‌ను అసభ్యకరంగా దూషిస్తూ చంపుతానని బెదిరించాడు. కాగా కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎన్నిక



సుధాకర్, అధ్యక్షుడు

రాయపర్తి : మండలకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల పేరెంట్స్ నూతన కమిటీని ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ అధ్యక్షతన శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన వశపాక సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఎస్.నర్సింహా, బి.సురేష్, శోభారాణి, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.లావణ్య, పి.తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎం.ఎల్లయ్య, ఎ. సునీత, జాయింట్ సెక్రటరీలుగా బి.రాధిక, బి.సుమన్, కోశాధికారిగా బి.కుమార్, ఎం.శ్రీనివాస్, రజిత, కమలాకర్, ఎస్.రాజు, టి.నాగరాజు, బి.జయసుధను ఎన్నుకున్నామని తెలిపారు.

బండా ప్రకాశ్‌కు శుభాకాంక్షలు

నల్లబెల్లి : శాసన మండలి వైస్ చైర్మన్‌గా నామినేషన్ దాఖలు చేసిన డాక్టర్ బండా ప్రకాశ్‌కు నల్లబెల్లికి చెందిన, కేయూ పాలక మండలి సభ్యుడు డాక్టర్ గుండాల మదన్‌కుమార్ శనివారం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముదిరాజ్ కమ్యూనిటీకి తగిన ప్రాధాన్యత కల్పిస్తూ ప్రకాశ్‌కు శాసన మండలి వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు అపూర్వ సమ్మేళనం

గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తిహవేలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1968-73 వరకు చదివిన పదో తరగతి ఐదు బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు నేడు (ఆదివారం) ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. పాఠశాల ఆవరణలో జరిగే ఈ సమ్మేళనాన్ని పూర్వ విద్యార్థి, నిమ్స్ లైజనింగ్ ఆఫీసర్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మార్త రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా కుటుంబ సమేతంగా పాల్గొనాలని ఆయన కోరారు.

పశువైద్య శిబిరం

దామెర : పశువులకు వచ్చే రోగాల పట్ల అవగాహన కలిగి ఉండడం ద్వారా వాటిని సంరక్షించుకోవచ్చని మండల పశు వైద్యాధికారి డాక్టర్ దీపిక తెలిపారు. మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో వెటనోవా కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరంలో ఆమె మాట్లాడారు. పశు వైద్య శిబిరాలను పశు పోషకులు, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూగ జీవాలకు సోకే రోగాలు, సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చైతన్యవంతం కావాలని చెప్పారు. పశువుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉంటూ సంరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెపల్లి శ్రీనివాస్, తోట శ్రీనివాస్, కిషన్, జేవీఏ రవి, శంకర్, పశుమిత్ర సరితపాల్గొన్నారు.

'రానున్న ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురేయాలి'

దామెర : రానున్న సాధారణ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేయాలని కొత్తగూడెం ప్రభాహరి దేవునూరు మేఘనాథ్ కోరారు. మండలంలోని కోగిల్వాయి శక్తి కేంద్రం 77, 78 పోలింగ్ కేంద్రాల్లో శనివారం నిర్వహించిన ఆ పార్టీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా మేఘనాథ్ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసిందే తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సూచించారు. ఆ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెసరు విజయచందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి, మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. సమావేశంలో పార్టీ బూత్ ఇన్‌చార్జ్ కొండి ప్రేమ్‌కుమార్, కోకన్వీనర్ మాదారపు రతన్‌కుమార్, జిల్లా నాయకులు గంకిడి బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల రాజ్‌కుమార్, గన్ను సతీష్‌కుమార్, బీజేవైఎం నాయకుడు సూర చందర్, పెంచాల జగన్, పిట్టల రమేష్ పాల్గొన్నారు.

నిపుణుల సూచనలు పాటించాలి



రైతులకు సూచనలిస్తున్న ఏఓ రాంనర్సయ్య

వర్ధన్నపేట : రైతులు తమ పంటల రక్షణకు వ్యవసాయ నిపుణుల సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఏఓ రాంనర్సయ్య అన్నారు. శనివారం మండలంలోని ఉప్పరపల్లిలో క్రాప్ బుకింగ్ రైతుల పంట క్షేత్రాల సందర్శన నిర్వహించారు. రాంనర్సయ్య మాట్లాడుతూ వరిలో నాట్లు పలుచగా వేయడం వల్ల మొక్కల సాంద్రత తక్కువగా ఉందన్నారు. జింక్ లోపం, ఆకుమచ్చ తెగులు ఉన్నాయని వీటి నివారణకు పొలంలో నీరును తొలగించి చీమ నెర్రలు వచ్చేవరకు ఎండ బెట్టాలన్నారు. చిలేటెడ్ జింక్ ఒక గ్రా, కార్బండైజిమ్ 2 గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఎకరాకు 15 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వాడాలని, స్టెమ్ బోరర్ నివారణకు 10 కేజీల కార్బోఫ్యురాన్ 3జి గుళికలు పలుచగా నీరు ఉన్నపుడు ఇసుకలో కలిపి చల్లుకోవాలని సూచించారు. నీరు పలుచగా ఉంచి 13-0-45 10 గ్రా, ఫార్ములా-4 గ్రా 3 లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని ఆయన అన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించాలి



ఏడీఈకి వినతిపత్రం అందజేస్తున్న నర్సయ్య

నర్సంపేట రూరల్ : రైతులకు నాణ్యమైన 24గంటల త్రీఫేజ్ విద్యుత్‌ను అందించాలని వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు నూనె నర్సయ్య అన్నారు. నర్సంపేటలోని విద్యుత్ శాఖ ఏడీఈకి వినతిపత్రాన్ని శనివారం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నామని ప్రగల్భాలు పలుకుతుందని, గ్రామ స్థాయిలో ఎక్కడ ఆచరణలో లేదన్నారు. రాత్రి వేళల్లో వచ్చే విద్యుత్‌తో రైతులు పంట పొలాలకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో గిరగాని చంద్రమౌళి, జిల్లాపెల్లి దినేష్, శివ, బాలకృష్ణ, రాజు, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మోకుదెబ్బ నాయకులు

నర్సంపేట : గీత కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ పొలిట్ బ్యూరో సభ్యుడు అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. గీతకార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకతీతంగా ఏకం కావాలని రమేష్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో శనివారం మోకుదెబ్బ-2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గీత కార్మికులు మృతి చెందిన తర్వాత ఇచ్చే ఎక్స్‌గ్రేషియా కన్న బతికి ఉండగానే రూ.10లక్షలు గీతబంధు, మోపెడ్‌లు ఇవ్వాలని, మెడికల్ బోర్డు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్, సోల్తి సారయ్యగౌడ్ గంప రాజేశ్వర్, మాచర్ల ఐలుమల్లు, రామగోని సుధాకర్, గండి లింగయ్య, మద్దెల సాంబయ్య, జూలూరి హరిప్రసాద్, కందుల శ్రీనివాస్, పంజాల వెంకట్, వడ్లకొండ రాజు, దుద్దే వికాస్, గోడిశాల భిక్షపతి, పర్ష ప్రశాంత్, మోడెం ఎల్లగౌడ్, వేముల సారంగం, చంద్రమౌళి, కోల తిరుపతి, సంతోష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'పునీత రాయప్ప' పతాక ఆవిష్కరణ



జెండాను ఊరేగింపుగా తీసుకెళ్తున్న పెద్దలు

చెన్నారావుపేట : మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో పునీత రాయప్ప పండుగ పతాక ఆవిష్కరణ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచారణ గురువులు ఫాదర్ తుమ్మ యాగారెడ్డి, ఫాదర్ రాజారెడ్డి, ఫాదర్, కాసు శౌరిరెడ్డి మాట్లాడుతూ.. పునీత రాయప్ప దేవాలయం ఊరు పండుగ వేడుకలకు తొమ్మిది రోజులు ముందుగా ప్రార్థనలు జరుగుతాయని అన్నారు. అందులో భాగంగానే జెండాను గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లి ఆవిష్కరించామన్నారు. భక్తులు, విశ్వాసులు, గుడి పెద్దలు కొండవీటీ ప్రదీప్‌కుమార్, నరిశెట్టి రాజు, పుట్టి భాస్కర్, పుట్టి శౌరీరాజు, నరిశెట్టి కస్పరాజు, రెడ్డిమాసు కిషోర్, జయరాజు, జోజి, అనిల్‌కుమార్, జాన్‌కృష్టఫర్, గ్రామ ప్రజలు, తదితరులు ఉన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలో అరె కులసంఘం నాయకులు శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో ఈనెల 15వ తేదీన ఆరె కుల భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమాన్ని చేపడుతున్నారని, ఈ కార్యక్రమాన్ని మండలంలోని అరె కులస్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు బెంబిరి మలహాల్‌రావు అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు బోరగాని చందర్, లకిడె రాజేశ్వర్‌రావు, బోరగాని కృష్ణ, వాడికరి చందర్‌రావు, కుసుంబ కోటి, లడే శ్రీనివాస్, రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అష్టోత్తర శతఘటాభిషేకం



శాంతి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఐనవోలు : మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గోవర్ధన రాఘవాచార్యుల బృందం ఆధ్వర్యంలో అష్టోత్తర శతఘటాభిషేకం, సుదర్శన నారసింహ హవనం, శాంతికల్యాణం కనుల పండువగా నిర్వహించారు. తొలుత 108 కలశాలలో సుగంధ, పరిమళ ద్రవ్యాలు, పంచామృతాలు, పండ్ల రసాలు నింపారు. అనంతరం వేద మంత్రాలతో కలశస్థాపన చేసి మూలమూర్తి, మూలవిరాట్‌లను అభిషేకించారు. సుదర్శన నారసింహ హవనం నిర్వహించి పూర్ణహుతి చేశారు. లక్ష్మీనృసింహ స్వామికి శేషవాహనంపై శాంతి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవాచార్యులు మాట్లాడారు. ఆత్మకూరు వంశస్తుల అభీష్టం మేరకు ఆలయంలో ఏడాది మొత్తంలో జరిగే లోపాలు నివృత్తి కావడంతోపాటు స్వామి వారు శాంతించేలా కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. అనంతరం అద్దంకి సాయి సహస్ర ఆధ్వర్యంలో 800 మందికి మహా అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు జయ కృష్ణమాచార్యులు, ఎంపీపీ మార్నేని మధుమతి, ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాం పాండురంగం, మునిగాల సంపత్‌కుమార్, పోలెపల్లి శంకర్‌రెడ్డి, ఆడెపు దయాకర్, అడ్డగూడి సతీష్, కంజర్ల రమేష్, బొల్లం ప్రకాశ్, ఆకుతోట యాకయ్య, అరూరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.